## బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఖిలావరంగల్, జూలై 3: బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంలో 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశాల కోసం షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతిలో 60 సీట్లు, 5వ తరగతిలో 62 సీట్లు ఉన్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంత ప్రజలకు రూ.2 లక్షలు లోపు ఉండాలని తెలిపారు. విద్యార్థుల పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, రేషన్ లేదా ఆధార్‌కార్డు జిరాక్స్, కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, పాఠశాల నుంచి మార్కుల జాబితా జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేయాలని తెలిపారు. అన్ని జిరాక్స్‌లపై గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలని పేర్కొన్నారు. వరంగల్, నర్సంపేటలోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఫారం తీసుకొని, ఈనెల 15వ తేదీలోగా అందజేయాలని తెలిపారు.

# వేలిముద్ర వేయాల్సిందే..

- ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద బయోమెట్రిక్
- డీలర్లు థంబ్ వేస్తేనే కోటా విడుదల
- అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వ చర్యలు
- హనుమకొండ జిల్లాలో 2,28,216 రేషన్ కార్డులు

హనుమకొండ, జూలై 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తోంది. నిరుపేదలకు పంపిణీ చేసే బియ్యంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లో ఈ-పాస్ యంత్రాల ద్వారా బయోమెట్రిక్ విధానంలో కార్డుదారులకు బియ్యం అందజేస్తోంది. ఎంఎల్ఎస్ పాయింట్లలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా బయోమెట్రిక్ విధానాన్ని తీసుకొచ్చింది. రెండు నెలలుగా అమలు చేస్తున్నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల సక్రమంగా అమలు కాలేదు. సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో ఈనెల నుంచి పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ వచ్చి వేలిముద్రతోనే రేషన్ డీలర్లకు కోటాను విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కొత్త విధానం హనుమకొండ జిల్లాలోని రెండు ఎంఎల్ఎస్ పాయింట్లలో అమలు చేస్తున్నారు. జిల్లాలో 414 రేషన్ షాపుల పరిధిలో అన్ని రకాల కార్డులు కలిపి మొత్తం 2,28,216 ఆహారభద్రత కార్డులు ఉన్నాయి. కార్డుదారులకు ప్రతినెల సుమారుగా 30వేల క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేస్తున్నారు.

### అక్రమాలకు చెక్

ఎంఎల్ఎస్ పాయింట్ (మండల స్థాయి స్టాక్ సెంటర్)లో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్‌షాపులకు బియ్యం కాంట్రాక్టర్లు కేటాయించిన ప్రత్యేక వాహనం ద్వారా బియ్యం చేరవేస్తారు. రేషన్ డీలర్లకు పంపిణీ చేసే క్రమంలో బియ్యం తూకంలో తేడాలు వస్తున్నాయని, దీంతో తాము నష్టపోతున్నామని డీలర్లు సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్ల నిర్వాహకులు బియ్యం పక్కదారి పట్టించిన సందర్భాలు ఉన్నాయి. ఎలాగైనా ఈ అక్రమాలకు చెక్‌పెట్టాలని రాష్ట్ర సర్కారు నిర్ణయం తీసుకొంది. ఇప్పటివరకు రేషన్ కార్డుదారులకు పరిమితమైన బయోమెట్రిక్ విధానం (వేలి ముద్ర) రేషన్ డీలర్లకు పెట్టాలని నిర్ణయించింది.

### జిల్లాలో 2,28,216 కార్డులు

జిల్లాలోని 14 మండలాలలోని 414 రేషన్ షాపుల పరిధిలో మొత్తం 2,28,216 ఆహార భద్రత కార్డులు ఉన్నట్లు సివిల్ సప్లయి అధికారులు లిపారు. వీటిలో 11,266 అంత్యోదయకార్డులు, 24 అన్నపూర్ణ కార్డులు, 2,16,926 ఆహార భద్రత కార్డులున్నాయి. అంత్యోదయ కార్డుల్లో ఒక్కో కార్డుకు 35కిలోల బియ్యం, ఆహార భద్రతకార్డుదారుల్లో ఒక్కొక్కరికి 6కిలోల బియ్యం, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోల బియ్యం చొప్పున ఉచితంగా అందజేస్తున్నారు. జిల్లాలోని అన్ని కార్డులకు కలిపి నెలకు 30వేల క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేస్తున్నారు. కాగా అంత్యోదయ కార్డుదారులకు మాత్రం కార్డుకు కేజీ చక్కెర అందజేస్తున్నారు.

### రెండు ఎంఎల్ఎస్ పాయింట్లు

జిల్లాలో హనుమకొండ, పర్కాలలో ఎంఎల్ఎస్ పాయింట్ (మండల స్థాయి స్టాక్ సెంటర్)లు ఉన్నాయి. ఇక్కడి నుంచి జిల్లాలోని 14 మండలాల్లోని రేషన్ షాపులకు బియ్యాన్ని స్టేజ్ -2 కాంట్రాక్టర్ల ద్వారా కేటాయించిన ప్రత్యేక వాహనంలో సరఫరా చేస్తారు. హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో ఐనవోలు, కమలాపూర్, భీమదేవరపల్లి, ధర్మసాగర్, ఎల్కతుర్తి, హనుమకొండ, హసన్‌పర్తి, కాజీపేట, వేలేరు మండలాల్లోని 301 రేషన్ షాపులకు పంపుతారు. పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి ఆత్మకూర్, నడికూడ, పర్కాల్, దామెర, శాయంపేట మండలాల పరిధిలోని 113 రేషన్‌షాపులకు ప్రతి నెల బియ్యం సరఫరా చేస్తారు.

### రేషన్ డీలర్ వేలి ముద్ర వేయాలి



ఎంఎల్ఎస్ పాయింట్లలో బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నాం. తూకంలో తేడాలు లేకుండా, డీలర్లకు నష్టం జరుగకుండా కార్డుదారుల బియ్యం సక్రమంగా చేరాలని కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. డీలర్ తప్పకుండా వారి ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్లి వేలి ముద్ర వేస్తేనే ఆ నెల బియ్యం కోటా విడుదలై రేషన్‌షాపులకు చేరుతాయి.

**- యు.మహేందర్,**
***సివిల్ సప్లయి డీఎం, హనుమకొండ***

## కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా పలు రైళ్లు రద్దు

కాజీపేట, జూలై 3 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని బల్లార్ష– కాజీపేట రైల్వే జంక్షన్–విజయవాడ, సికింద్రాబాద్ సెక్షన్‌లోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సాంకేతిక మెయింటెనెన్స్ పనుల కారణంగా కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా నడిచే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు పరిచినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాజీపేట రైల్వేజంక్షన్ మీదుగా బల్లార్ష, విజయవాడ, సికింద్రాబాద్ రైలుమార్గంలో నడిచే పలు ప్యాసింజర్ రైళ్లను (నేటి మంగళవారం) 4 నుంచి 9వ, 10వ తేదీల వరకు రైల్వేశాఖ రద్దు చేసింది. కాజీపేట రైల్వే జంక్షన్– డోర్నకల్ –కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే 07753/ 07754 ప్యాసింజర్ రైలు, సికింద్రాబాద్– వరంగల్– సికింద్రాబాద్ మధ్య నడిచే 07462/07463 పుష్‌పుల్ రైలు, కాజీపేట రైల్వే జంక్షన్–సిర్పూర్ టౌన్, బల్లార్ష– కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే 17003/ 17004 రామగిరి, భద్రాచలం రోడ్డ్–బల్లార్ష, సిర్పూర్ టౌన్– భద్రాచలం రోడ్డు మధ్య నడిచే 17033/17034 సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ రైలు, కాజీపేట రైల్వే జంక్షన్– బల్లార్ష, బల్లార్ష– కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే 17035/ 17036 కాజీపేట ఎక్స్‌ప్రెస్ ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేసినట్లు తెలిపారు. ఈ సెక్షన్‌లో ఈ తేదీల్లో ఈ రైళ్ల ద్వారా ప్రయాణాలు చేసే ప్రయాణికులు గమనించాలని రైల్వే అధికారులు కోరారు.

## 'డబ్ల్యూజీఎల్ 962'తో రైతులకు ప్రయోజనాలు

**వరంగల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ ఉమారెడ్డి**



డబ్ల్యూజీఎల్ 962 రకం వరి విత్తనాల పంపిణీలో ఉమారెడ్డి

నెక్కొండ, జూలై 3 : వరంగల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం రూపొందించిన డబ్ల్యూజీఎల్ 962 రకం వరి సాగుతో రైతులకు విస్తృత ప్రయోజనాలు చేకూరుతాయని వరంగల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ డాక్టర్ ఉమారెడ్డి అన్నారు. మండలంలోని బంజరుపల్లి శివారు ధర్మతండాలో సోమవారం ఈ రకం వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. విత్తన పంపిణీ, శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ రకం వరి సాగుతో ఎకరానికి 28 నుంచి 32 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. వరికి ఆశించే తెగుళ్ల తగ్గుతున్నాయని, బీపీటీ 5204 రకానికి ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చిన ఈ కొత్త రకానికి డిమాండ్ ఎక్కువగా ఉందని తెలిపారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో 25కిలోలు గల 150 విత్తన బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. బంజరుపల్లి సర్పంచ్ బాదావత్ స్వరూపా రవి, ఏవో నాగరాజు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సీహెచ్ దామోదర్‌రాజు, దిలీప్‌కుమార్, వీరన్న, సతీష్‌చంద్ర, ఉప సర్పంచ్ నరిశెట్టి రాజశేఖర్, ఏఈవోలు రంజిత్‌కుమార్, రాజీవ్‌లోచన్, రాజేశ్, రైతులు శ్రీనివాస్, రమేశ్, రవీందర్‌బాబు, మహిపాల్ పాల్గొన్నారు.

## లారీ, ఆర్టీసీ బస్సు ఢీ

### 30 మంది ప్రయాణికులకు గాయాలు

దామెర, జూలై 3: వరంగల్–భూపాలపట్నం జాతీయ రహదారిపై ఓగులాపురం సమీపంలోని సైలానీబాబా దర్గా వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో 30మందికి పైగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. దామెర ఎస్సై ముత్యం రాజేందర్ కథనం ప్రకారం.. ఆర్టీసీ పరకాల డిపోకు చెందిన బస్సు బెల్లంపల్లి నుంచి పరకాల మీదుగా వరంగల్‌కు వస్తోంది. ఎన్‌హెచ్ విస్తరణ పనులు జరుగుతుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగెకు చెందిన డ్రైవర్ నడుపుతున్నాడు. ఈ క్రమంలో వరంగల్ నుంచి గుడెప్పాడ్ వైపు వేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. దీంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ భద్రయ్య చేయి విరిగింది. రంగారెడ్డి జిల్లా మంచాలకు చెందిన లారీ డ్రైవర్ కాసాని శ్రీనివాస్(45) కాలు విరిగింది. కల్పల దేవిక (వరంగల్ కొత్తవాడ), వెల్లండి రజిత (కాటారం), బండారి లక్ష్మి (కాటారం), మల్లక్క (భూపాలపల్లి), శిర్ల లక్ష్మయ్య (కాటారం), బండారి రాజమల్లు (కాశింపల్లి), జింక స్వప్న (సుబ్బక్కపల్లి), నునావత్ రజిత (సుబ్బక్కపల్లి), అనగోని యశోద (పర్కపల్లి), వాయినాల స్వరూప (పరకాల), శిర్ల దీక్షిత్ (కాటారం), నునావత్ సర్దార్ (సుబ్బక్కపల్లి), వెల్లండి ధను(కాటారం)కు గాయాలయ్యాయి. వీరిని చికిత్సకోసం 108లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. మరో 14మందికికి పైగా స్వల్పగాయాలయ్యాయి. పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య, ఆర్టీసీ పరకాల డిపో మేనేజర్ కృష్ణమూర్తి, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జెన్నయ్య ఘటన ప్రదేశాన్ని సందర్శించారు. రోడ్డు ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. గాయపడ్డ క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వృద్ధులకు అండగా ఉండాలి

### ఎస్‌హెచ్‌వోలతో అవగాహన క్రమంలో డీసీపీ పుష్ప

సుబేదారి, జూలై 3 : వృద్ధులకు మానవతా దృక్పథంతో అండగా ఉండాలని డీసీపీ పుష్ప అన్నారు. సోమవారం హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వృద్ధుల, పోషణ సంరక్షణ చట్టం 2007పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ వయో వృద్ధులపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. వారిపై కుటుంబ సభ్యులు ప్రేమ, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వృద్ధుల ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక, పరిపుష్టికి పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. వృద్ధుల అనుభవాలు, వారి వృత్తి నైపుణ్యతను వినియోగించుకోవాలని సూచించారు. సీడబ్ల్యూసీ సభ్యుడు, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యుడు దామోదర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్‌స్టేషన్‌లో వృద్ధ మిత్ర స్వచ్ఛంద కమిటీలను ఏర్పాటు చేస్తే, వృద్ధుల సమస్యలు పరిష్కరించుకున్నట్లు తెలిపారు. హెల్పేజ్ ఇండియా హైదరాబాద్ ప్రతినిధి శ్యామ్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌తో వృద్ధుల చట్టాల గురించి వివరించారు. ట్రైనీ ఐపీఎస్ అంకిత్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★TSRTC వరంగల్–II డిపో నందు షిఫ్టుల వారిగా పని చేయుటకు పార్కింగ్ డ్రైవర్స్ Heavy Driving Licence తప్పనిసరి. సంప్రదించండి సెల్: 9963214996. NTW-315001

★ శ్రీ ఆర్ముఖ రెస్టారెంట్ & బార్ కరీమాబాద్, వరంగల్ యందు పని చేయుటకు వెయిటర్స్ వెంటనే కావలెను. సంప్రదించండి సెల్: 8008471686. NTW-00

**కావలెను**

★వరంగల్ TSRTC బస్టాండ్ కార్గో సర్వీస్‌లో వర్క్ చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన వారు కావలెను. PF/ESI సౌకర్యం కలదు. సంప్రదించండి: 9885984914. NTW-12784

**VEHICLES FOR SALE**

MAHINDRA BOLERO MAXITRUCK PLUS 2WMDIPR BSIII/USED/2016 TS22T0365, TVS XL 100 / NEW / 2022 TR, HERO SPLENDOR PLUS IBS I3S / NEW / 2021 TR, HERO SUPER SPLENDOR PLUS / NEW / 2021 TR, AL DOST RLS FSD BSIV/USED/2016 TS10UA8237, BAJAJ PULSAR 150 DTS-I (ABS) / NEW / 2020 TS03FA7623, BAJAJ PULSAR 150 CC / NEW / 2021 TR, TATA ACE FACELIFT HT BSIV/UESD/2018 TS27T2126,
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

**VEHICLES FOR SALE**

BAJAJ PULSAR 220 BSVI/ NEW/ 2020 TS03FE3649, BAJAJ PULSAR NS 200 / NEW / 2020 TR, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/USED/2017 TS04UC 0130, HONDA DIO/ NEW/ 2022 TR, HONDA CB SHINE/ NEW/ 2019 TS24C6408, TATA ACE FACE LIFT HT/USED/2017 TS29T1839, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/ USED/ 2017 TS04 UC 0130, HERO PLEASURE PLUS / NEW / 2021 TR.
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

**REAL ESTATE**

**PLOT FOR SALE**

★మీరు కాలుష్యం లేని ప్రాంతంలో Guest House ప్లాన్ చేస్తున్నారా? ఐతే రండి! 6 లక్షలకే 120 గజాలు అద్భుతమైన వాతావరణంలో, అరుదైన దేవస్థానాలు మధ్యలో G+1 బిల్డింగ్ కట్టిస్తాం. ఫోన్: 6309771255. NT-315702

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA: 9182777563, 9182777618, 9182777213
WARANAGAL: 9182777556, 9182777557, 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565